RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 141, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 2, /- శుక్రవారం -21 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం




శిలాతోరణం వరకు విస్తరించిన సర్వదర్శనం క్యూలైన్లు

నిన్న స్వామివారిని దర్శించుకున్న 76,464 మంది భక్తులు

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి




చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారి వందే భారత్ 100 కి.మీ వేగం

కత్రా-బనిహాల్ మధ్య 111 కిమీ మార్గంలో గరిష్ఠ వేగం

గతంలో ఈ మార్గంలో గరిష్ఠ వేగం 75-85 కి.మీ మాత్రమే

వేగం పెరగడంతో తగ్గిన ప్రయాణ సమయం

కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యానికి ఊతం

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!




అక్టోబర్ 1 నుంచి బీఎస్‌బీడీ ఖాతాలకు కొత్త నిబంధనలు

నెలలో నాలుగు నగదు ఉపసంహరణలు మాత్రమే ఉచితం

ఐదో ఉపసంహరణ నుంచి రూ.15తో పాటు జీఎస్టీ




## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

హల్ద్వానీ శుద్ధీకరణ ఘటనపై సీడబ్ల్యూసీలో ఖర్గే ఆవేదన

తనకు పార్టీ నేతల నుంచి తగిన మద్దతు రాలేదని అసంతృప్తి

సభా వేదిక శుద్ధీకరణ తనను అవమానించిందని రాజ్యసభలో ఆవేదన

బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద చర్య తీసుకోవాలని విన్నపం

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్

- ★ చంద్రబాబుకు జగన్ సవాల్
- ★ గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- ★ హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- ★ హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మిగతా 2 లో




## శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

- శాసనమండలిలో 5 కీలక బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి లోకేశ్
- విద్యా, గ్రంథాలయ, నైపుణ్య రంగాలకు సంబంధించిన బిల్లులు
- ఆమోదం పొందిన వాటిలో ప్రైవేటు స్కిల్ వర్సిటీల బిల్లు కూడా ఉంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్




## విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి

- సదరన్ జోనల్ కౌన్సిల్‌లో చంద్రబాబు ప్రసంగానికి దక్షిణాది సీఎంల ప్రశంసలు
- మహాబలిపురంలో జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం
- దక్షిణాది అభివృద్ధికి బ్లూప్రింట్ సమర్పించిన సీఎం చంద్రబాబు
- కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్, గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక ప్రతిపాదనలు
- చంద్రబాబు ప్రసంగంపై దక్షిణాది సీఎంల ప్రశంసలు

## 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'

### 1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా

- కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్
- ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ
- బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ
- పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేతమవుతుందన్న షా
- రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శ



ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మిగతా 2 లో

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

### దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్

- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్




తమిళనాడు: డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మిగతా 2 లో




## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలి
- గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం
- రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలి

# 'ఇందిరమ్మ' రెండో విడతకు వేగంగా కసరత్తు

## వచ్చే నెల 15 నాటికి ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేసి, మంజూరు పత్రాలు అందించేలా హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధిమిగతా 2 లో




## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ..

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు
- రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## చంద్రబాబుకు జగన్ సవాల్

మొదటి పేజి తరువాయి

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన

# 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్ లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై

# 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి

ఢిల్లీ: ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా పేరున్న చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారిగా వందే భారత్ రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కత్రా-బనిహాల్ రైలు మార్గంలో గరిష్ఠ వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ వేగంతో రైలు నడిచింది. జమ్మూ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఉచిత్ సింఘాల్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వేగం పెరగడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూ-కశ్మీర్ మధ్య రైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా నుంచి బనిహాల్ వరకు ఉన్న 111 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గంలో రైళ్లను గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అనుమతి లభించింది. ఇంతకుముందు కత్రా-సంగల్దాన్ మార్గంలో గరిష్ఠ వేగం 85 కిమీ, సంగల్దాన్-బనిహాల్ మార్గంలో 75 కి.మీగా ఉండేది. అన్ని నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే వేగాన్ని పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. కొత్త వేగ పరిమితితో కత్రా నుంచి బనిహాల్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. దీంతో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు కనెక్టివిటీ మెరుగుపడటంతో పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీర్‌లోని చీనాబ్ రైల్ బ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఇది చీనాబ్ నదీ మట్టానికి 359 మీటర్లు (1,178 అడుగులు) ఎత్తులో నిర్మించారు. ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తులో ఉండటం విశేషం. దీని పొడవు సుమారు 1,315 మీటర్లు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ ఆర్చ్ బ్రిడ్జి బలమైన గాలులు, భూకంపాలను తట్టుకునేలా రూపొందించారు.

## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన..

# పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన సభ జరిగిన ప్రదేశాన్ని శుద్ధి చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లోని పలువురు నేతలు బహిరంగంగా స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలను ఉటంకిస్తూ ఎన్డీటీవీ వెల్లడించింది. ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఖర్గే 'విజయ్ శంఖనాద' సభలో పాల్గొన్నారు. రెండు రోజుల తర్వాత ఆగస్టు 10న 'శ్రీరామ్ సేన'కు చెందిన కార్యకర్తలు అక్కడ శుద్ధి హోమం నిర్వహించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో బుధవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఘటన జరిగిన తర్వాత పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదని ఆయన బాధపడ్డారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఖర్గే ఎవరినీ ప్రత్యేకంగా పేరుపెట్టి విమర్శించలేదని సమాచారం. కొందరు సీనియర్ నేతలు ఈ ఘటనపై గట్టిగా స్పందించకపోవడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు సమావేశంలో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాన్ని ఖర్గే గురువారం రాజ్యసభలో కూడా ప్రస్తావించారు. హల్ద్వానీలో తన సభ వేదికను శుద్ధి చేయడం తనను అవమానించినట్లుగా అనిపించిందని అన్నారు. "నన్ను రక్షించండి అని ఎవరినీ అడగలేదు. నాకు పోరాడే శక్తి ఉంది. పోరాడుతూనే ఉంటాను. కానీ హల్ద్వానీలో వేదికను శుద్ధి చేయడం వల్ల అంటరానితనం బాధను అనుభవించాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హల్ద్వానీ ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో బీజేపీ నేతలు, కార్యకర్తలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించింది. ఈ ఘటన వెనుక దళితుల పట్ల వివక్షతో కూడిన ఆలోచనా ధోరణి ఉందని విమర్శించింది. బీజేపీ మాత్రం ఆ కార్యక్రమానికి దూరంగా ఉంటూ శుద్ధీకరణ చర్యను ఖండించింది.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని

# మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (నవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాల్లో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి

పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. చెన్నైలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

# విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి

అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానిస్తూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను కలుపుతూ సమగ్ర రవాణా వ్యవస్థ, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అవసరమని సూచించారు. దేశ జీడీపీలో దాదాపు 31% వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, 'వికసిత్ భారత్' నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.




గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక సూచన

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీల నీటిని మళ్లించవచ్చని, తద్వారా తమిళనాడు తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నదుల అనుసంధాన ప్రాజెక్టులకు కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.

విభజన సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. 12 ఏళ్లుగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన పూర్తికాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. దుగరాజపట్నం పోర్టు, రిఫైనరీ, విశాఖ-విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంపై ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. "సీనియర్ నాయకుడిగా చంద్రబాబు విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారు" అని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొనియాడారు.

# 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. "1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!

ఢిల్లీ: ఎస్‌బీఐలో బేసిక్ సేవింగ్స్ ఖాతా ఉందా? అయితే అక్టోబర్ 1 నుంచి నగదు తీసుకునేటప్పుడు లెక్క చూసుకోవాల్సిందే. నెలలో నాలుగు సార్లు మాత్రమే ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఐదోసారి తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన సాధారణ సేవింగ్స్ ఖాతాలన్నింటికీ కాదు. ఎస్‌బీఐ 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుంది. నాలుగు ఉచిత నగదు ఉపసంహరణల్లో ఎస్‌బీఐ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల ఏటీఎంలు, బ్యాంకు శాఖలు, ఏఈపీఎస్ ద్వారా తీసుకునే నగదు కూడా లెక్కలోకి వస్తుంది. మొత్తం నాలుగు సార్లు ఉచితంగా తీసుకున్న తర్వాత, అదే నెలలో మరోసారి నగదు తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ వసూలు చేస్తారు. కొత్త నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బీఐ తెలిపింది. ఇప్పటివరకు నాలుగు ఉచిత లావాదేవీల లెక్కలో డిజిటల్ లావాదేవీలకు మినహాయింపు ఉండేది. తాజా మార్పుతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో బీఎస్‌బీడీ ఖాతాదారులు నెలవారీ లావాదేవీలపై మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. బీఎస్‌బీడీ ఖాతాకు కనీస నిల్వ నిబంధన లేదు. చెక్‌బుక్ సదుపాయం ఉండదు. రూపే ఏటీఎం-కమ్ డెబిట్ కార్డు ఉచితంగా ఇస్తారు. ఈ ఖాతా ఉన్నవారు ఎస్‌బీఐలో మరో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండరాదని బ్యాంకు స్పష్టం చేసింది.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

# దర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోవడంతో, సర్వదర్శనం క్యూలైన్లు వెలుపల వరకు విస్తరించాయి. ప్రస్తుతం క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరుకోవడంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం లభించేందుకు సుమారు 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సిబ్బంది నిరంతరం పంపిణీ చేస్తున్నారు. మరోవైపు, నిన్న (బుధవారం) శ్రీవారిని మొత్తం 76,464 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,913 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీ ద్వారా రూ. 4.94 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

హైదరాబాద్: నిషేధిత జాబితా 22ఏ లోని భూముల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం వివరాలను వెల్లడించింది. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఫోన్లో సంప్రదించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. 22ఏ జాబితాలో చిక్కుకున్న ప్రైవేటు భూములకు సంబంధించి.. ప్రస్తుత వాస్తవ పరిస్థితి, హక్కుదారుల వద్ద ఉన్న పత్రాలు, గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు.. సమస్య పరిష్కారమైన చోట సబ్‌రిజిస్ట్రార్లు ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారమిస్తూ.. వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### బాలానగర్ పరిధిలో...

'బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సర్వే నంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81లో 3 వేల చ.మీ. స్థలంపై 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నంబర్లలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు' అని బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ వెల్లడించారు.

### పోచారం గ్రామంలోని సర్వే నం.50లో...

'పోచారం గ్రామంలోని సర్వే నం.50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గతేడాది డిసెంబరులో 22ఏలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం' అని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

### కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలో..

తమ సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించిట్లు అధికారులు వెల్లడించారని కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీ చక్రపాణి తెలిపారు. "సొసైటీలోని నంబరు 80సీలోని 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశా. రిజిస్ట్రేషన్‌కు వెళ్తే 22ఏలో ఉందని తిరస్కరించారు. ఇప్పుడు దానికి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో... మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. బుధవారం రిజిస్ట్రేషన్ పూర్తయింది' అని వివరించారు.

## 'ఇందిరమ్మ' రెండో విడతకు వేగంగా కసరత్తు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే, 'రూఫ్ పునఃప్రారంభం' అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలాకసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్ ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

## విద్యాహక్కు చట్టం కింద లక్ష దాటిన ప్రవేశాలు..

# ప్రజా ప్రభుత్వ ఘనతన్న మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు శాసనమండలిలో ఆర్టీఈ ప్రవేశాలపై సభ్యులు కావలి గ్రీష్మ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పేరాబత్తుల రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే ప్రక్రియను ప్రజాప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తోంది. దీని ఫలితంగా 2022-23 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు మొత్తం 1,04,046 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారు. పూర్తి పారదర్శకత కోసం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నాం" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రవేశాల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని లోకేశ్ గణాంకాలతో సహా వివరించారు. "2022-23 విద్యా సంవత్సరంలో కేవలం 2,203 మంది విద్యార్థులు మాత్రమే ఆర్టీఈ కింద ప్రవేశాలు పొందారు. కానీ, ప్రజాప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే, అంటే 2024-25లో, ఈ సంఖ్య ఏకంగా 29,000కు పెరిగింది. అదేవిధంగా, 2026-27లో 28,742 మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో సీట్లు లభించాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం" అని అన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దాని ఫలితంగానే అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు పెరిగాయని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆర్టీఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే రామోహన్ రెడ్డి చొరవతో ఎర్రగడ్డ పల్లి రోడ్డు పనులు వేగవంతం

**- పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని ఐదు, ఆరో వార్డులో గల ఎర్రగడ్డ పల్లి రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ పల్లి రోడ్డు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ముమ్మరంగా పనులు కొనసాగుతున్న అన్నారు. రోడ్డు పూర్తయితే ఎర్రగడ్డ పల్లి, సుల్తాన్ నగర్, నారాయణపూర్ మార్గంలో రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజల దశాబ్దాల కల నెరవేరటం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రోడ్డు పనులు నాణ్యతతో త్వరితగతిన వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యూసుఫ్, కో ఆప్షన్ సభ్యులు అక్బర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, జగన్, నవాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లేష్, సర్ఫరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని మర్యాదపూర్వకంగా కలిసిన

**-పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గురువారం న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు,సంస్థాగత వ్యవహారాలు, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఖర్గే తో ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చర్చించారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని,రాబోయే రెండు నెలల్లో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా,ఒక్క అర్హుడి ఓటు కూడా పోకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో జరగనున్న క్యాబినెట్ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని కోరినట్లు తెలిపారు.

## తాండూరులో 1260 గ్రాముల గంజాయి : - ముగ్గురు అరెస్ట్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో తాండూరులోని విలియం మూన్ స్కూల్ గ్రౌండ్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా బ్యాగులతో తిరుగుతుండటాన్ని పోలీసులు గమనించారు. అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని వారి బ్యాగులను తనిఖీ చేయగా, వారి వద్ద 1,260 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, అరెస్ట్ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ తనిఖీలు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా వారి బృందం, తాండూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఘనంగా వనమహోత్సవం

**పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీ వెంకట్ రాములు, పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఆనమాంజనేయులు, వన మహోత్సవంలో మొక్కలు నాటారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): నాటిన ప్రతి మొక్కకు నీళ్లు పోసి పెంచి పెద్దగా చేసినప్పుడే దాని ప్రతిఫలం రాబోయే తరానికి అందుతుందని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు, జింకానా గ్రౌండ్



వెంచర్ సమీపంలో 'వనమహోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈసారి నాటిన మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని నాటిన ప్రతి మొక్క కచ్చితంగా పెరిగి పెద్దది అయ్యేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం చాలా అవసరం ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని నాటడంపై ఉన్న శ్రద్ధ మొక్కలను పెంచే విషయంలో కూడా ఖచ్చితంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలకమన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే లా వార్డు ప్రజలు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్ లు ఆరిఫ్, యూసఫ్, కో ఆప్షన్ సభ్యులు అనేశీ ఆంజనేయులు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. రామకృష్ణ రెడ్డి, మండల్ పార్టీ అధ్యక్షుడు జీ వెంకట్ రాములు పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుములు రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ మూడవ హనుమంతు, పరిగి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ పుల్లారెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయుబ్, కౌన్సిలర్లు ఎండి ఎజాజ్, అరీఫ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఆనం ఆంజనేయులు, లు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జి. రామకృష్ణ



రెడ్డి నేతృత్వంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన దేశంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సాంకేతిక రంగం, టెలికమ్యూనికేషన్స్, విద్య, యువత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన అభివృద్ధి మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఉంటేనే అన్ని కార్యక్రమంలో అందరూ నాయకులు పాల్గొంటారా!

పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పరిగి మండలంలో కార్యక్రమాలు చేస్తున్నప్పుడు మాత్రమే పరిగి మండలానికి సంబంధించిన నాయకులు అందరు పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొనని రోజు పరిగి మండలంలో నాయకులు కొంతమంది మాత్రమే పాల్గొంటూ మరి కొంతమంది పాల్గొనక పోవడం గమనార్హం! అంతెందుకు ఈరోజు కార్యక్రమం చూస్తూనే అర్థమవుతుంది కదా! ఎమ్మెల్యే ఉన్నా లేకున్నా ఎమ్మెల్యే ఆదేశాలతో జరుగుతున్న కార్యక్రమానికి మండల నాయకులు అందరూ పాల్గొంటే చాలా బాగుంటుందని ఆశిద్దాం!.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ కమల్,పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట రాములు, పరిగి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు పుల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ యూసుఫ్,అయుబ్, ఆరిఫ్, ఎజాజ్ కో-ఆప్షన్ సభ్యులు ఆనం ఆంజనేయులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫిరంగి వెంకట్రాంరెడ్డి, మాజీ పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,సుల్తాన్, విట్టల్, నర్సింలు, అశోక్, వెంకటేష్, నాగరాజు మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజితా రెడ్డి, లక్ష్మి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, గణేష్ తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## నో మ్యాపింగ్ అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ:-కలెక్టర్ దీపక్ తివారి




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితా, మండలాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ చేసి చెక్ చేయాలనీ,7 రోజు లు టైమిచ్చి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎ.ఈ.ఆర్.ఓ. లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని,నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ,



సమగ్ర సర్వే లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణత సమయం లో పూర్తి చేయాలనీ, గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనపై ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష సమావేశం. జిల్లాలో చేయూత పింఛన్ల పంపిణీ, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల కోసం అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా మండలాల వారీగా చేయూత పింఛన్ల పరిస్థితి, కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారుల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై సమీక్షించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పింఛన్లకు సంబంధించి అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ప్రయోజనం పొందని వారి వివరాలను గుర్తించి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మండలాల వారీగా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని, దరఖాస్తుల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు పథకాలపై సరైన సమాచారం అందించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ చేయూత పెన్షన్ ల దరఖాస్తు లు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు ల పై మండలం వారీగా జనాభా ను బట్టి ఎన్ని దరఖాస్తు లు వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణలత, ఆర్ డి ఓ వాసు చంద్ర,సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): న్యూఢిల్లీలోని వీర్ భూమి వద్ద మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సమాధికి పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 21వ శతాబ్దపు దేశంగా తీర్చిదిద్దేందుకు



రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలకు చిరస్మరణీయమని అన్నారు. సాంకేతిక రంగం, టెలికమ్యూనికేషన్స్, విద్య, యువత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అనే దృక్పథంతో రాజీవ్ గాంధీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చాకల్ పల్లి లో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చౌడాపూర్ మండలంలోని చాకల్పల్లి గ్రామంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ గాంధీ చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆలోచనలు నేటి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, ఆయన కలలుగన్న ఆధునిక, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాకల్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, గ్రామ యువజన సంఘం అధ్యక్షులు బాలరాజ్, మాజీ అధ్యక్షులు మేకల వెంకటయ్య, చంద్రశేఖర్, రాములు, బొక్క చెన్నయ్య, నర్సింలు, ఆంజనేయులు, శ్రీనివాసులు, చంద్రయ్య, రవీందర్ తదితరులు పాల్గొంన్నారు .

## ప్రభుత్వ వైద్య కళాశాల కొడంగల్ లో కాంట్రాక్టర్ పద్ధతిన ఫ్యాకల్టీ.... ట్యూటర్ల నియామకానికి ఇంటర్వ్యూలు!



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ప్రభుత్వ వైద్య కళాశాల, కొడంగల్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఫ్యాకల్టీ, ట్యూటర్ల నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు వికారాబాద్ జిల్లా, కొడంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల. మరియు అనుబంధ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వైద్య విద్యా మరియు వైద్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి కింది పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

నియామకాలు చేపట్టే పోస్టుల

ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ట్యూటర్

01. అనాటమీ 0 2
02. ఫిజియాలజీ 1 1 2
03. బయోకెమిస్ట్రీ 1 1 2
04. పాథాలజీ 0 2
05. మైక్రోబయాలజీ 0 11
06. ఫార్మకాలజీ 0 1 0
07. ఫోరెన్సిక్ మెడిసిన్
0 1 1
08. కమ్యూనిటీ మెడిసిన్ 12
09. జనరల్ మెడిసిన్ 1 1 1
10. టిబిసిడి 0 0 0
11. డివిఎల్ 1 1
12. సైకియాట్రీ 000
13. పీడియాట్రిక్స్ 1 1
14. జనరల్ సర్జరీ 1 2
15. ఆర్థోపెడిక్స్ 1 1
16. ఈఎన్‌టీ 0 1
17. ఆఫ్తాల్మాలజీ 0 1 1
18. ఒబిజి 1 2
19. రేడియో డయాగ్నోసిస్ 0 1 1
20. అనస్థీషియా 0 1 1
21. డెంటల్ 0 0 0
22. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ 0 0 0

03. 15. 24. 14

మొత్తం ఖాళీ పోస్టులు: 56

నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన జరుగును. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన, ట్యూటర్ల నియామకాలు హానరేరియం ప్రాతిపదికన నిర్వహించబడును. నియామక కాలం ఒక సంవత్సరం (31.03.2027 వరకు) లేదా రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు, ఈ రెండింటిలో ఏది ముందుగా జరిగితే అప్పటివరకు మాత్రమే అమలులో ఉంటుంది. ఈ నియామకాలు ప్రభుత్వ వైద్య కళాశాల/ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, కొడంగల్, తాండూరు, వికారాబాద్ జిల్లా పరిధిలో, వైద్య విద్యా సంచాలకులు, తెలంగాణ, హైదరాబాద్ వారి నియంత్రణలో నిర్వహించబడును.

వాక్-ఇన్ ఇంటర్వ్యూల వివరాలు

తేదీ:29-08-2026

సమయం:ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు

వేదిక: జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా. సమావేశ మందిరం.

అర్హత గల అభ్యర్థులు నిర్ణీత తేదీన తమ విద్యార్హత ధ్రువపత్రాలు, అనుభవ ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, గుర్తింపు పత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాల అసలు జిరాక్స్ ప్రతులతో వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావలెను. విభాగాల వారీగా ఖాళీలు, అర్హతలు, దరఖాస్తు నమూనా ఇతర పూర్తి వివరాలు ప్రభుత్వ వైద్య కళాశాల, కొడంగల్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్, వికారాబాద్ జిల్లా వారి ఆమోదంతో నిర్వహించబడుచున్నది.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



## వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు డిగ్రీ కళాశాల మంజూరు

గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 20 : వినికిడి లోపం ఉన్న ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు యస్.వెంకటరవనప్ప తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాపట్ల జిల్లా వెదుల్లపల్లి వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారని పేర్కొన్నారు. ప్రస్తుత 2026 - 27 విద్యా సంవత్సరంలో 30 సీట్లతో ఏ.ఐ సర్టిఫికేషన్ కోర్సుతో బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రధాన సబ్జెక్టుగా) కోర్సును అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఈ నెల 23వ తేదీ నుండి దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. వివరాలకు 9000013633/ 9948372899 పోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## ఫైళ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు




శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 20: రెవెన్యూ సేవల్లో ప్రజా సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని, అర్జీల పరిష్కారంలో నాణ్యత పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏడీ సర్వే ఎం జోషిలా, మండల, గ్రామ సర్వేయర్లతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఎఫ్-లైన్ సర్వే, ఆర్ఓఆర్ రీసర్వే ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించిన జేసీ, గడువులోగా అర్జీలను పరిష్కరించడంలో వెనుకబడిన మండలాల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి వారి నమ్మకాన్ని పొందాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు జేసీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్-లైన్ సర్వే దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించి సరిహద్దులను వేగంగా గుర్తించాలని, క్షేత్రస్థాయి నివేదికలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఆర్ఓఆర్ అర్జీలకు సంబంధించి భూ విస్తీర్ణం హెచ్చుతగ్గులు, రికార్డుల సవరణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని, తిరస్కరించే ఫైళ్లకు స్పష్టమైన కారణాలు తెలపాలని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియలో పొరపాట్లు లేకుండా సరిహద్దు రాళ్లను పక్కాగా నాటాలని, వచ్చిన అభ్యంతరాలను సకాలంలో విచారించి పరిష్కరించాలని ఆదేశించారు. ఫైళ్ల పరిష్కారంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సర్వేయర్లు, రెవెన్యూ యంత్రాంగం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ఎం జోషిలా, వివిధ మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించే సినిమా థియేటర్ల లైసెన్స్ రద్దు..



కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 20: ప్రభుత్వం నిర్దేశించిన టికెట్ల ధరల కంటే అధిక ధరలు వసూలు చేసే సినిమా థియేటర్ల యాజమాన్యాల పై కఠినచర్యలుతీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హెచ్చరించారు. గురువారం సంయుక్తకలెక్టర్ అపూర్వ భరత్..రెవెన్యూ, అగ్నిమాపక,తూనికలు కొలతలు,ఆహార భద్రత ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి కాకినాడ పట్టణంలోని పద్మప్రియ థియేటర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో సినిమా హాలులో టికెట్ల విక్రయతీరు,తినుబండారాల అమ్మకాలు,మరుగుదొడ్ల లో పారిశుధ్య పరిస్థితులపై ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. సినిమా థియేటర్ లలో టికెట్లు బ్లాక్ లోవిక్రయం,తినుబండారాల పై నిర్దేశిత ధరల కంటే అత్యధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తమకు అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలునిర్వహించి నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా టికెట్లపై నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేసినా, ప్రేక్షకులకందించేతినుబండారాలను అదనపు ధరలకు అమ్మినా సంబంధిత థియేటర్ యాజమాన్యంపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా, సినిమా హాలుకు విచ్చేసే ప్రజల సౌకర్యార్థంతాగునీటి ఏర్పాట్లుసక్రమంగాఉండేలా చూడాలని,మరుగు దొడ్ల లో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలనియాజమాన్యా నికి జేసీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా అగ్నిమాపక అధికారి కృప వరం,కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఆహార భద్రత తనిఖీ, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి రూ.21 లక్షల విలువైన బంగారు ఆభరణం విరాళం



విజయవాడ, మహి న్యూస్, ఆగస్టు 20 : ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి (విజయవాడ దుర్గ గుడి) ఒక భక్తురాలు భారీ విరాళాన్ని సమర్పించారు. సీతారాంపురం, విజయవాడ ప్రాంతానికి చెందిన తవ్వా పుల్లమ్మ (సి /ఓ చెక్కా వెంకట సుబ్బారావు) ఆలయ అధికారులను కలిసి శ్రీ అమ్మవారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో ఈ మొక్కుబడిని చెల్లించుకున్నారు. దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు రామబ్రహ్మం తమ కుటుంబానికి అత్యంత ఆప్తమిత్రుడు (ఫ్యామిలీ ఫ్రెండ్) కావడంతో, ఆయన ప్రోత్సాహంతో దాత ఈ విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చారు.శ్రీ అమ్మవారి ఉత్సవాల నిమిత్తం దేవాలయానికి 141 గ్రాముల బరువు గల బంగారు రాధాకృష్ణుల హారాన్ని (రాళ్ళతో కూడిన బంగారు పూసల పేరు) ఆమె అందజేశారు. ఈ ఆభరణం యొక్క అంచనా విలువ సుమారు ?21,00,000 (ఇరవై ఒక్క లక్షల రూపాయలు) ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు.ఈ విరాళాన్ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ట్రస్ట్ బోర్డు సభ్యులు రామబ్రహ్మం, మరియు టెంపుల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ అధికారులకు అధికారికంగా అందజేశారు. ఆలయ నిబంధనల ప్రకారం విరాళాన్ని స్వీకరించి, దానికి సంబంధించిన రశీదు సంఖ్య 197 ను దాతకు అందజేశారు. దాతలు సమర్పించిన ఈ కానుకను ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి అలంకరణకు ఉపయోగించనున్నట్లు ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## ఘనంగా ప్రారంభమైన మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ 209వ వర్ధంతి ఉత్సవాలు



తిరుపతి మహి న్యూస్ ఆగస్టు 20.: తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో వెంగమాంబ 209వ వర్ధంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డా. మేడసాని మోహన్ మాట్లాడుతూ వెంగమాంబ భక్తి, జ్ఞానం, యోగానికి ప్రతిరూపమని, ఆమె సాహిత్యం నేటికీ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని అన్నారు. డా. వేమా వేంకట రత్నం గారు వెంగమాంబ సాహిత్యంలో ఆధ్యాత్మిక శక్తి తరంగాలు ఉన్నాయని, ఆమె జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. శ్రీ పి.ఆర్. ఆనం తీర్థాచార్యులు వెంగమాంబ శ్రీవారిపై అచంచల భక్తితో రచనలు చేశారని, శ్రీమతి గంగవరం శ్రీదేవి ఆమె జీవితం భక్తి, తపస్సుకు ఆదర్శమని పేర్కొన్నారు.

### ఆగస్టు 21 కార్యక్రమాలు:

ఉదయం ఎం.ఆర్.పల్లి, తిరుమల బృందావనంలో పుష్పాంజలి, తరిగొండలో కల్యాణోత్సవం, కళామందిరంలో సంగీత కచేరీ, హరికథ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పండితులు, సాహితీవేత్తలు, కళాకారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోటబొమ్మాళికి మంత్రి కింజరాపుఅచ్చెన్నాయుడు వరప్రసాదం!

### ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ఇక్కడే ఉన్నత విద్య

కోటబొమ్మాళి, మహి న్యూస్, ఆగస్టు 20: విద్యతోనే సమాజ వికాసం సాధ్యమని నమ్మిన కూటమి ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా విద్యా రంగంలో సరికొత్త శకానికి నాంది పలుకుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోటబొమ్మాళి ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారు. ఇంటర్ నుంచి డిగ్రీ వరకు స్థానికంగానే విద్యను అందించేలా కీలక చర్యలు చేపట్టారు.

### రద్దయిన డిగ్రీ కళాశాలకు పునర్జీవం

గత 2014-19 టీడీపీ హయాంలో మంత్రి అచ్చెన్నాయుడు కృషి ఫలితంగా కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల మంజూరైంది. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల అవసరం లేదంటూ దాన్ని రద్దు చేసింది. దీంతో కోటబొమ్మాళి పరిసర ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత బాలికలు డిగ్రీ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణం, వసతి ఖర్చులు పేద కుటుంబాలకు అదనపు భారంగా మారాయి.




### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో మళ్లీ డిగ్రీ కళాశాల

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏళ్లుగా మూలనపడిన డిగ్రీ కళాశాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కళాశాలను పునరుద్ధరించేందుకు కృషి చేశారు. ఇందులో భాగంగా కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ తరగతులు నిర్వహించేందుకు అదనపు గదులను ఏర్పాటు చేశారు. అదనపు గదులను రేపు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించనున్నారు,అనంతరం అదే గదుల్లో డిగ్రీ విద్య తరగతులను కూడా మంత్రి ప్రారంభించనున్నారు. దీంతో కోటబొమ్మాళి ప్రాంత విద్యార్థులకు తమ సొంత ప్రాంతంలోనే డిగ్రీ విద్యను అభ్యసించే అవకాశం కలగనుంది.

### పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం

ఇంటర్ నుంచి డిగ్రీ వరకు స్థానికంగానే చదువుకునే అవకాశం లభించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకపోవడంతో ప్రయాణ, వసతి ఖర్చులు తగ్గి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గనుంది. స్థానికంగా డిగ్రీ కళాశాల అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత విద్యను కొనసాగించేందుకు మరింత ప్రోత్సాహం లభించనుంది. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. కోటబొమ్మాళిలో రద్దయిన డిగ్రీ కళాశాలకు పునర్జీవం కల్పించడంతో పాటు, అదనపు గదులు ఏర్పాటు చేసి వాటిలో డిగ్రీ తరగతులను ప్రారంభించడం ఈ ప్రాంత విద్యార్థులకు కొత్త అవకాశాలకు బాటలు వేయనుంది. కోటబొమ్మాళి విద్యా రంగంలో మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న ఈ చొరవ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు 'పి.ఎం.రాహత్' ద్వారా ఉచిత వైద్యం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 20: రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు అత్యవసర సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు అనే తేడా లేకుండా ఉచితంగా తక్షణమే వైద్యమందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పి.ఎం.రాహత్' (ప్రధానమంత్రి రోడ్డు యాక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలైజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్‌మెంట్) పథకం అమలుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రమాదం జరిగిన మొదటి గంట వ్యవధిలోనే బాధితులకు మెరుగైన వైద్యం అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానమై జిల్లాలో పి.ఎం.రాహత్ పథకం పక్కాగా అమలు జరుగుతోందని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ప్రమాదాల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసేందుకు ఈ-డి.ఎ.ఆర్ విధానాన్ని ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. 'పి.ఎం.రాహత్' పథకం ద్వారా బాధితులకు గోల్డెన్ అవర్ (ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలు) లోనే అత్యవసర వైద్యం అందించేందుకు అవకాశం ఉందని, ఈ పథకంతో మొత్తం రూ. 1.5 లక్షల వరకు ఉచిత క్యాష్‌లెస్ చికిత్సను గరిష్టంగా 7 రోజుల వ్యవధికి సదుపాయం కల్పిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ పథకంలో ఎలాంటి ముందస్తు డిపాజిట్, రిజిస్ట్రేషన్ దరఖాస్తులు లేకుండా కేవలం ప్రాథమిక గుర్తింపు ప్రాతిపదికన వైద్య సహాయం ప్రారంభమవుతుందని, జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు అన్ని రకాల రోడ్డు ప్రమాద బాధితులకు ఆయుష్మాన్ భారత్ అనుసంధాన ఆసుపత్రుల ద్వారా వైద్యం పొందే వీలుందని, బాధితులను కాపాడేందుకు ముందుకు వచ్చే ప్రత్యక్ష సాక్షులను, సహాయకులను ('రాహ్-వీర్') ఎలాంటి పోలీసు వేధింపులు లేదా చట్టపరమైన చిక్కులకు గురిచేయకుండా రక్షణ కల్పించే 'గుడ్ సమరిటన్' చట్టాన్ని దీనికి అనుసంధానించారు. అంతేకాకుండా, బాధితులు లేదా సహాయకులు 112 హెల్ప్‌లైన్ ద్వారా సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రి, అంబులెన్స్ సేవలను తక్షణమే పొందే వెసులుబాటు ఉంటుందని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. సమావేశంలో అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ల ఏకీకరణ, గుడ్ సమరిటన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మరియు వైద్య రక్షణ ప్రోటోకాల్‌పై వివరంగా చర్చించారు. అత్యవసర సహాయం కోసం ఉద్దేశించిన 100, 101, 102, 1033, 1091 నంబర్లను '112' హెల్ప్‌లైన్‌తో అనుసంధానించే ప్రక్రియ సాగుతోందని వెల్లడించారు. ప్రమాద సమయంలో ఆసుపత్రులకు చేరవేసే అంబులెన్సుల పనితీరు, జి.పి.యస్ నిఘా విధానాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు భద్రత, ప్రథమ చికిత్సపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు 108 వాహన సిబ్బంది ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సులభంగా అర్థం చేసుకునేలా తెలుగు భాషలోనే ప్రాథమిక ఆరోగ్య రక్షణ విధానాలపై ప్రదర్శనలు ఇస్తున్నామని తెలిపారు. ప్రమాద తీవ్రత ఆధారంగా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా రిమ్స్ శ్రీకాకుళం, టెక్కలి జిల్లా ఆసుపత్రులలో రెండు ట్రామా కేర్ సెంటర్ల ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. అంబులెన్స్ సిబ్బంది, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు ప్రాథమిక చికిత్సపై నిరంతరం శిక్షణ ఇస్తూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రాణాలు కాపాడేలా యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో గంగాధర్, పలువురు డిఎస్పీలు, ఎన్ హెచ్ ఏ ఐ, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హాజరయ్యారు.

## లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయాలి...

### గర్భస్థ,భ్రూణ హత్య లింగ నిర్ధారణ కు పాల్పడితే కఠిన చర్యలు..

కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 20: గర్భస్థపిండ జన్యుపరమైన లోపాలు, క్రోమోజోమ్ సమస్యలను గుర్తించడానికి మాత్రమే అల్ట్రా స్కానింగ్ టెక్నిక్ వాడాలి తప్ప, ఈ యొక్క సాంకేతికతను లింగ నిర్ధారణ కొరకు దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి మల్టీ మెంబర్ ఎప్రోపియేట్ అథారిటీ మరియు జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగాజిల్లాలోచట్టంఅమలు తీరు,స్కానింగ్ కేంద్రాల నమోదు, తనిఖీలు,ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు తదితరఅంశాల పై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భ్రూణ హత్యల ను అరికట్టడం తో పాటు జిల్లాలో స్త్రీ,పురుష నిష్పత్తి లో సమతుల్యత ను సాధించేందుకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం--1994 ను పకడ్బందీ గా అమలుచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 20 డేకాయి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఆడపిల్లలనిష్పత్తి తక్కువగా నమోదవుతున్న ఆరోగ్య ఆరోగ్య కేంద్రాల పరిధి లో విస్తృత అవగాహన తో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తూ లింగ సమానత్వాన్ని సమతుల్యతను కాపాడాలని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రాలలో జన్మించే శిశువులలో బర్త్ డిఫెక్ట్స్‌ఉన్న వారి గురించి రికార్డు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ డాక్టర్లు క్రానిక్ మందులు వాడుతూ ప్రజల ప్రాణాల మీదకితెస్తున్నారని వీరికార్యకలాపాలనునియంత్రించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని ఆ దిశగా ఎన్జీవోలు సహకారం తో చర్యలు చేపట్టాలన్నారు... స్థానిక నవజాత శిశుఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని స్థానికం గా జిల్లా కలెక్టర్ వారి ద్వారా నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు...




### గర్భస్థశిశువులింగాన్నినిర్ధారించడం, వెల్లడించడం,లింగ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధ మని స్పష్టం చేశారు.

వైద్య సాంకేతికతనుదుర్వినియోగం చేస్తూ,భ్రూణ లింగ నిర్ధారణకు పాల్పడే వ్యక్తులు,సంస్థ లపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షచూపరాదన్నారు.అలాగే,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే వైద్యులు,సిబ్బంది,స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రమే కాకుండా,లింగ నిర్ధారణకు ప్రోత్సహించే,సహకరించే లేదా అటు వంటి చర్యలకు మధ్య వర్తిత్వం వహించే వ్యక్తుల పైనా చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రం లో చట్ట పరమైన నిబంధ నలు,రికార్డుల నిర్వహణ,పరీక్షల కు సంబంధించిన వివరాల నమోదు,సంబంధిత ఫారాల నిర్వహణ తదితర అంశాల ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన లోపాలను నమోదు చేసి,వాటిపై నిర్దేశిత కాలవ్యవధిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ, పురుష నిష్పత్తిని నిరంతరం పర్యవేక్షిస్తూ,బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భ్రూణ లింగ నిర్ధారణ,భ్రూణ హత్యలు సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగించే చర్యలని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టంలోని నిబంధనలను తప్పని సరి గా పాటించాలని,నిబంధన ల ఉల్లంఘనలకు పాల్పడి తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో చట్టం అమలు మరింత సమర్థ వంతంగా ఉండేందుకు వైద్య, ఆరోగ్య,రెవెన్యూ,పోలీస్ మరియు సంబంధిత శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్పందించి,వాస్తవాలను నిర్ధారించేందుకై డెకాయ్ ఆపరేషన్లు చేపట్టి న్యాయం సాధించే విధంగా అవసరమైన తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు చేపట్టుటకు రెవెన్యూ,పోలీసులు మరియు ఆరోగ్య విభా గాలతో సమన్వయం చేసుకోవాలన్నారు.భ్రూణ హత్యల ను పూర్తిగా అరికట్టి,బాలికల జననానికి అనుకూలమైన సామాజిక వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. "ఆడపిల్లను కాపాడుదాం సృష్టిని రక్షిద్దాం"అనే భావన తోఅధికారులు, వైద్య వర్గాలు,ప్రజలు సమిష్టి గా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీ సభ్యుల అనుమతి తో రెండు అల్ట్రాస్కానింగ్ కేంద్రాలను ప్రతిపాదనలకు ఆమోదంతెలిపారు. 9 అల్ట్రా స్కానింగ్ కేంద్రాలకు రెన్యువల్ కు ఆమోదం తెలిపారు 11 అల్ట్రా స్కానింగ్ కేంద్రాలలో మార్పులు చేర్పులకు ఆమోద ముద్ర వేశారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత ,డి ఐ ఓ డాక్టర్ కె వీ సుబ్బరాజు, డాక్టర్ అమల, పెద్దాపురం డి ఐ ఓ ఎన్ ప్రశాంతి, ఎన్జీవో యాళ్ల పద్మలత , పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి నాగబాబు, హెచ్ఈఓ సూర్యచంద్రరావు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మునిపల్లి మండల్ కేంద్రంలో సమఖ్య ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ ముప్పు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగింది

సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి ఆగస్టు 20 గురువారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలోని ప్రాథమిక కేంద్ర ఆరోగ్య ఈ యొక్క ప్రోగ్రాం మునపల్లి మండల రైతు వేదికల ఏర్పాటు చేయడం జరిగింది. గవర్నమెంట్ డాక్టర్ రొమ్ము క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి అదేవిధంగా. మరణాల రేటులను తగ్గించడానికి ఒక క్రమబద్ధమైన ప్రణాళికలతో పని చేయాలి ప్రాథమిక స్థాయి నుండి నగరాల వరకు వివిధ మార్గాల ద్వారా. ఈ అవగాహనను కల్పించాలని ముఖ్యమైన పద్ధతులు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో ఆశ కార్యకర్తలు ఏఎన్ఎం లకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలపై పూర్తి అవగాహన ప్రజలకు కల్పించాలి. ఇంటింటి సర్వే ఈ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలతో మాట్లాడి వారిలో ఏవైనా ప్రాథమిక లక్షణాలు ఉన్నామేమె గుర్తించేలా చూడాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పి.హెచ్.సి.ఎస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సి.హెచ్.సి.ఎస్ క్రమ తప్పకుండా ఉచిత రమ్ము క్యాన్సర్ పరీక్షల క్యాంపులు పెట్టాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లేదా తక్కువ ధరకే మమ్మోగ్రఫీ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ధర్నా పద్ధతులు మహిళలు తమకు తాముగా ఇంట్లోనే రొమ్ములను ఎలా పరీక్షించుకోవాలో నెలకొకసారి సులభమైన పద్ధతిలో వివరించాలి. రొమ్ముల్లో గడ్డలు చర్మం రంగు మారడం చనమూనెల నుండి స్రావాలు రావడం ప్రమాద సంకేతాలను ఎలా గుర్తించాలో నేర్పించాలి. విధంగా విద్య సంస్థలు కార్యాలయంలో సదస్సులు కళాశాలలో. అవగాహన యువతలకు చిన్న వయసు నుండి ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి మహిళల కళాశాలలో ప్రత్యేకంగా సెమినార్లు నిర్వహించాలి. పనిచేసే చోట ప్రభుత్వ ప్రైవేటు కార్యాలలో మహిళ ఉద్యోగుల కోసం ప్రత్యేక హెల్త్ టాక్స్ ఏర్పాటు చేయాలి. రొమ్ము క్యాన్సర్ లక్షణాలు వివరణపాయాలతో కూడిన పంప్లేట్లు పోస్టర్లను తెలుగులో ముద్రించి




ఉంచాలి. వాట్సాప్ గ్రూప్ లో సోషల్ మీడియా అదే విధంగా ప్రభుత్వ ఆరోగ్య యాప్ ల ద్వారా చిన్న వీడియోలు ఇన్ఫో గ్రాఫిక్స్ షేర్ చేయాలి. మైక్ అనౌన్స్మెంట్లు గ్రామంలో వారపు సంతాలు లేదా జాతర్ల సమయంలో మైకుల ద్వారా అవగాహన సందేశాలను వినిపించాలి. అపోహాలను తొలగించడం భయాన్ని పోగొట్టడం క్యాన్సర్ అంటే కేవలం మరణం కాదని ప్రారంభం దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని నమ్మకాన్ని రోగుల్లో కలిగించాలి. మహిళాలో తమ సమస్యలను డాక్టర్లతో చెప్పుకోవడానికి వెనకాడకుండా ఉండేలా ఆసుపత్రులలో స్నేహపూర్వకంగా వాతావరణాన్ని గొప్పతనాన్ని ప్రవరిసి అందించాలి. గవర్నమెంట్ డాక్టర్స్ ఈ అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేయడానికి ఏదైనా నిర్దిష్ట ప్రాంతం గ్రామీణ లేదా పట్టణ లేదా నిర్దిష్ట వయస్సు గల మహిళలను లక్ష్యంగా చూసుకోవాలి. అనుకుంటున్నారా మీకు ఇంకా ఏవైనా ప్రభుత్వ పథకాల సమాచారం లేదా స్క్రీనిగ్ గైడ్లెన్స్ కావాలా. ఈ సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే వైద్య సలహా లేదా రోగ నిర్ధారణ కోసం నైపుణ్యలను సంప్రదించి ఏ ఎల్ సమాధానాలలో తప్పులు ఉండవచ్చు మరింత తెలుసుకోండి. రొమ్ము క్యాన్సర్ పై అవగాహన తెలిపినటువంటి డాక్టర్లు ఏ ఐ జి హాస్పిటల్ హైదరాబాద్ వారు. అదేవిధంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ వారు డాక్టర్ హెల్త్ సిబ్బంది ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు. అదేవిధంగా ఎంఎస్ / వివో పద్ధతి పంతులు ఏపీఎంహెచ్ డి . వెంకట్ సీసీలు, వివో ఏలు, మండల ఏపిఎం పాల్గొన్నారు. అదేవిధంగా ఈ యొక్క ప్రోగ్రాం రొమ్ము క్యాన్సర్ అవగాహన పట్ల పాల్గొన్నటువంటి మునిపల్లి మండల రైతు వేదికలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



# నలగాంపల్లి దగ్గర ప్రైవేట్ బస్సు టైరు బ్లాస్టై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి...



చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఆగస్టు 20.: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం నలగాంపల్లి గ్రామం దగ్గర గురువారం సాయంత్రం 4:30 గంటల సమయంలో వేలూరు నుండి మదనపల్లి పోయే ఎస్ ఎం బి ఎస్ ప్రైవేట్ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడిపడంతో టైరు బ్లాస్ట్ అయ్యి పలమనేరు నుండి చిత్తూరు వైపు స్పీడ్ బ్రేకర్ దగ్గర వెళుతుండగా పొలాల్లోకి వెళ్లిపోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దిలీస్ కుందన్ మల్దీ జయన్ వయస్సు 38 సంవత్సరాలు కానీ జిల్లా మహారాష్ట్రకు చెందిన ఈ వ్యక్తి కళ్లద్దాలు వ్యాపారం చేసేవాడు. వేలూరు లో బస్సు ఎక్కి మదనపల్లెలో దిగాలని టికెట్టు తీసుకోవడంతో ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల ఇతను చనిపోయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని వారి బంధువులకు తెలిపినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. వీరి బంధువులు ఇంకను రాకపోవడంతో రేపటికి సమాచారం తెలిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. మృతునికి సంబంధించిన బంధువులు వచ్చిన తర్వాత బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేయనున్నట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.



# సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి



కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణగా నిలుస్తున్నాయని పాణ్యం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 30వ వార్డు పరిధిలోని శరిన్ నగర్, మాలగేరి, వాటర్ ట్యాంక్ సమీపంలోని కాలనీల్లో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ కుటుంబానికి ఏయే పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిందనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అనేక కుటుంబాలకు రెండు, మూడు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కే. శ్రీనివాసరావు, వార్డు ఇన్‌చార్జి రామకృష్ణ, పుల్లయ్య గౌడ్, శైలజ యాదవ్, చిరంజీవి, ఏరుకలి వెంకటేశ్వర్లు, శంకర్, ఏసు, బీజేపీ నాయకులు కొట్టే చెన్నయ్య, మల్లి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హంద్రీనీవా పరివాహక ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

## అసెంబ్లీలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విజ్ఞప్తి

## కృష్ణగిరి, లద్దగిరి నుంచి నీటిని విడుదల చేయాలని కోరిన ఎమ్మెల్యే




అమరావతి, ఆగస్టు 20: (మహి న్యూస్): పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో హంద్రీనీవా పరివాహక ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి కోరారు. గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో ఆమె పాణ్యం నియోజకవర్గంలోని తాగునీటి సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా ప్రస్తుతం సుమారు 3,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నప్పటికీ, హంద్రీనీవా పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కృష్ణగిరి మండలం నుంచి 150 క్యూసెక్కులు, లద్దగిరి గ్రామం నుంచి 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే తాగునీటి సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని ఎమ్మెల్యే వివరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి, బోర్లలో నీటి లభ్యతను కూడా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత జలవనరుల శాఖ మంత్రి తక్షణమే స్పందించి, అవసరమైన నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని గౌరు చరిత రెడ్డి కోరారు. హంద్రీనీవా పరివాహక ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# భూ సమీకరణ వేగవంతం చేయాలి



గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 20 : సి.ఆర్.డి.ఏ రెండవ విడత భూ సమీకరణలో భాగంగా రైతులకు అవగాహన కల్పించాలని, భూ సమీకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. భూ సమీకరణపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. నోటిఫై చేసిన భూముల సమీకరణ ఆవశ్యమని అందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ లు ఎ.భార్గవ తేజ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, సి.ఆర్.డి.ఏ డిప్యూటీ కలెక్టర్ లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# జిల్లాలో మామిడి పంట పండించిన ప్రతి రైతు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 20: జిల్లాలో మామిడి పంట పండించిన ప్రతి రైతు పంటకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులతో మామిడికాయల సేకరణ పురోగతి, ప్రభుత్వం అందించే సబ్సిడీ, అర్హులైన రైతుల గుర్తింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన రైతులకే రూ.4 మద్దతు ధర అందేలా క్షేత్రస్థాయిలో ముమ్మర పరిశీలన కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కిలోకు రూ.4 మద్దతు ధరను అర్హులైన రైతులకే అందించేందుకు అందరము కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు మద్దతు ధర చెల్లింపుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఫ్యాక్టరీలు, రాంపులు, మండల స్థాయి అధికారులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించిన వివరాలను సమగ్రంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారుఫ్యాక్టరీలకు తోతాపురి మామిడి సరఫరా చేసిన రైతుల వివరాలను సేకరించడంతో పాటు భూమి పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ తదితర వివరాల ప్రతులను పరిశీలించాలి. ఒకే ట్రాక్టర్ నంబరుతో ఒకే రోజున రెండు, మూడు సార్లు మామిడిని ఫ్యాక్టరీలకు సరఫరా చేసినట్లు ఉన్న రికార్డులను కూడా తనిఖీ చేయాలన్నారు కొన్ని రాంపుల్లో ఒక్కో రైతు పేరుతో భారీ మొత్తంలో మామిడి సరఫరా చేసినట్లు నమోదైన వివరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. గ్రామ స్థాయిలో రైతుల జాబితాలను ప్రదర్శించడం, అభ్యంతరాలను స్వీకరించడం, రైతుల నుంచి అవసరమైన పత్రాలు తీసుకోవడం, భూమి వివరాలతో సరఫరా బిల్లులను సరిపోల్చడం, ఈ-క్రాప్ నమోదును పరిశీలించడం వంటి ప్రక్రియలు వేగంగా జరగాలన్నారు. అర్హత గల రైతుకు అందించే సబ్సిడీ పారదర్శకంగా, నిజమైన లబ్ధిదారులకు చేరేలా ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. ఇందుకోసం మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కె) సిబ్బంది సంయుక్త బృందాలుగా ఏర్పడి ప్రతి గ్రామంలో మామిడి పంట పండించిన రైతులను గుర్తించాలని సూచించారు. సెప్టెంబర్ 5వ తేదీ లోపు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. మామిడి పంటకు సంబంధించిన ప్రతి నమోదును ఈ-క్రాప్ వివరాలతో సరిపోల్చి, అవసరమైన చోట భౌతిక పరిశీలన నిర్వహించాలని తెలిపారు. కేవలం ఈ-క్రాప్ నమోదుపైనే ఆధారపడకుండా, క్షేత్రస్థాయిలో పంట వాస్తవంగా ఉందా లేదా అనే అంశాన్ని కూడా నిర్ధారించాలని చెప్పారు. ఈ-క్రాప్‌లో నమోదు లేకపోయినా భౌతికంగా మామిడి పంట ఉన్నట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసి అర్హత కల్పించాలని సూచించారు. అలాగే ఈ-క్రాప్‌లో నమోదు ఉండి క్షేత్రస్థాయిలో కూడా పంట ఉన్న రైతులను అర్హులుగా పరిగణించాలని తెలిపారు. ఈ-క్రాప్‌లో రైతు పేరు నమోదై ఉండి రైతు మరణించిన సందర్భాల్లో, వారి కుటుంబ సభ్యులు పంటను విక్రయించి ఉంటే మరణ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ శాఖ ధ్రువీకరణ, ఆధార్ తదితర ఆధారాలను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హత నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. మామిడి పంట పండించిన ఒక్క రైతు కూడా ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అర్హులైన రైతులందరికీ సబ్సిడీ అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సతీష్, అగ్రికల్చర్ అధికారి కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం - రోగులకు తిప్పలు

## సమయపాలన విస్మరించిన వైద్యులు, సిబ్బంది.

## జిల్లా అధికారుల తూతూమంత్రపు చర్యలు.

## నాయుడుపేట సి.హెచ్.సిలో సేవల వైఫల్యం.




నాయుడుపేట, ఆగష్టు 20, మహి న్యూస్: సామాన్యులకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించాల్సిన నాయుడుపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్లక్ష్యానికి నిలయంగా మారింది.




పనివేళలు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది తీరుపై స్థానిక ప్రజలు, రోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### తరచూ ఇదే పరిస్థితి కొనసాగుతుందా..

గత కొన్ని రోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండకపోవడం నిత్యకృత్యంగా మారింది. ఉదయం 9 గంటలకే విధులకు హాజరుకావాల్సిన వైద్యులు, సాంకేతిక సిబ్బంది 10 గంటలు దాటినా ఆసుపత్రి ముఖం చూడటం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




### తాళాలుతో ఎక్స్-రే రూమ్. పేషెంట్లు పడిగాపులు.

రోగుల అత్యవసర వైద్య పరీక్షలకు ఉపయోగపడాల్సిన ఎక్స్-రే గదికి తరచూ తాళాలు దర్శనమిస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో ఎక్స్-రే గదికి తాళం వేసి ఉండటంతో తీవ్ర అస్వస్థతతో వచ్చిన పేషెంట్లు నరకయాతన అనుభవించారు. మరల గురువారం ఉదయం 10 గంటకు ఎక్స్-రే టెక్నీషియన్ కానీ, సంబంధించిన వైద్యులు కానీ రాకపోవడంతో పేషెంట్లు సేవల కోసం కాపు కాస్తూ నిరీక్షించాల్సి వచ్చింది.

### నామమాత్రపు చర్యలే కారణమా..

స్పష్టమైన ఆధారాలు, ప్రత్యక్ష సాక్ష్యాలు ఉన్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెడుతుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఉదాసీనత, లోపభూయిష్టమైన పరిశీలన కారణంగానే సిబ్బందిలో నిర్లక్ష్యం పెరిగిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### సహనం నశించిన నాయుడుపేట ప్రజానికం.

అధికారుల అండదండలతోనే వైద్య సిబ్బంది లొసుగులు వెతుక్కుంటూ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న అధికారులకు, ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తగిన సమయంలో ఓటుతో సమాధానం చెప్తామని అన్నారు.

# పరిశ్రమల పేరుతో రైతుల భూములను దూరం చేయొద్దు

## సాగుభూములపై హైడ్రో, సోలార్ ప్రాజెక్టులు వద్దంటున్న పాతపాడు, మీరాపురం రైతులు

నంద్యాల జిల్లా/బనగానపల్లె, ఆగస్టు 20, (మహి న్యూస్): పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ఆధునికత, అభివృద్ధి పేరుతో రైతుల సాగుభూములను దూరం చేయొద్దని రైతు సంఘం, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బనగానపల్లె మండలం పాతపాడు గ్రామంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. పాతపాడు పంచాయతీ, మీరాపురం పంచాయతీల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు, సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నో ఏళ్లుగా తమ భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు ప్రాజెక్టుల పేరుతో తమ భూములను దూరం చేస్తే జీవనాధారం కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పొలాల గుండెల్లో పరిశ్రమల పొగ గొట్టాలు వద్దని, పంట చేల కంతాలకు ఉరి తాళ్లు వేయొద్దని వారు అన్నారు.

### రైతు నుంచి భూమిని వేరు చేస్తే రైతు అనే పదమే కనుమరుగవుతుంది

ఆర్థిక మండళ్ల పేరుతో సాగుభూములను బహుళజాతి సంస్థలకు అప్పగిస్తే భవిష్యత్తులో ఆహార పంటలకు స్థానం లేకుండా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు అభివృద్ధి చెందడం అవసరమే అయినా, అవి ప్రజల ఆకలి తీర్చలేవని, అన్నం మెతుకులకు బదులు మాత్రలు వేసుకునే పరిస్థితి రాకూడదని అన్నారు. రైతుల భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో రైతుల నుంచి బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు తమ స్వలాభం కోసం మాయమాటలు చెప్పి రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేయవచ్చని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొలం రైతుకు కేవలం ఆస్తి కాదని, ఆత్మగౌరవమని అన్నారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రైతుల భూముల కోసం జరిగే పోరాటంలో ఎర్రజెండా ముందుంటుందని తెలిపారు. రైతుల సాగుభూములను బలవంతంగా సేకరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.



### 2013 భూసేకరణ చట్టం ప్రకారమే చర్యలు చేపట్టాలి

ప్రాజెక్టుల పేరుతో రైతుల సాగుభూములను సేకరించాల్సి వస్తే భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస హక్కుల చట్టం--2013లోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రైతు సంఘం, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వడంతో పాటు భూముల సర్వే, సామాజిక ప్రభావ అంచనా, ప్రజాభిప్రాయ సేకరణ, న్యాయమైన పరిహారం, పునరావాసం, పునరావాస ప్యాకేజీ వంటి చట్టపరమైన హక్కులను కల్పించాలని కోరారు. రైతుల అంగీకారం, చట్టపరమైన ప్రక్రియను పక్కనపెట్టి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. రైతుల భూములు, జీవనాధారాన్ని కాపాడుకునేందుకు చట్టపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పూర్తి న్యాయం జరిగే వరకు రైతుల సాగుభూములను సేకరించవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు రాజశేఖర్, సుబ్బారాయుడు, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎం.సి. కొండారెడ్డి, నారాయణరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, సీఐటీయూ నాయకులు సుబ్బయ్య, బాలవెంకట్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మూలపేటలో 'కోరమండల్' రసాయన పరిశ్రమకు శ్రీకారం



శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 20: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో శ్రీకాకుళం జిల్లా మూలపేట ప్రాంతం పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫాస్ఫరిక్ యాసిడ్, అనుబంధ ఎరువుల తయారీ కాంప్లెక్స్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఏర్పాటుకు సంస్థకు 450 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్ జీవో ఎంఎస్ నం.211ను జారీ చేశారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా సుమారు రూ.2,250 కోట్ల పెట్టుబడులు జిల్లాకు రానుండగా, ప్రారంభ దశలోనే 400 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రోజుకు 2,000 టన్నుల సల్ఫ్యూరిక్ యాసిడ్, 650 టన్నుల ఫాస్ఫరిక్ యాసిడ్, 1,000 టన్నుల జిప్సమ్ ప్లాస్టర్ ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. 2030 అక్టోబరు నాటికి ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించారు. మూలపేటలో ఇంతటి భారీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవనుంది. పరిశ్రమల రాకతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, అనుబంధ రంగాలు, వ్యాపారాలు, రవాణా, సేవారంగాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. తద్వారా మూలపేటతో పాటు పరిసర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలన్న లక్ష్యంతో మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కోరమండల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ భారీ పెట్టుబడులతో శ్రీకాకుళం జిల్లాకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ప్రభుత్వం భూకేటాయింపులను ఖరారు చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణతో పాటు తదుపరి చర్యలను వేగవంతం చేయాలని ఏపీఐఐసి వీసీ ఒ ఎండీ , పరిశ్రమల శాఖ సంచాలకులు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. "మూలపేటలో కోరమండల్ పరిశ్రమ ఏర్పాటు శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక ప్రగతికి ఒక చారిత్రాత్మక ముందడుగు. రూ.2,250 కోట్ల పెట్టుబడులతో వచ్చే ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తుంది. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణ, స్థానిక యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు.

## మంత్లీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన

### – జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా



నంద్యాల, మహి న్యూస్, ఆగష్టు 20 : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు మంత్లీ తనిఖీల్లో భాగంగా నంద్యాల జిల్లా మార్కెట్ యార్డ్ టెక్ గోడౌన్ నందు భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్, ఫైర్ సేఫ్టీ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ రాము నాయక్, ఆర్ డి ఓ విశ్వనాథన్, ఎలక్షన్ డి టి మనోహర్, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నోటీసుల పంపిణీ పెండింగ్

## దరఖాస్తుల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి



నంద్యాల, మహి న్యూస్, ఆగష్టు 20: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ విచారణ,ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిగా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నోటీసుల పంపిణీ విచారణ క్లెయిమ్ లు మరియు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఫారం 6,7,8 ద్వారా వచ్చిన క్లెయిమ్స్ అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తిగా పరిష్కరించాలన్నారు. ఎక్కువ పెండింగ్ ఉన్న నియోజకవర్గాలు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నోటీసుల జనరేటర్ పంపిణీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి మ్యాపింగ్ కానీ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జూలై 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తయిన యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఆగష్టు 22, 23, 29 మరియు 30 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించాలని తెలిపారు. బీఎల్వో కాల్స్ కు బుక్ చేసుకున్న ఓటర్ల అభ్యంతరాలు నిర్ణీత సమయంలోపు స్పందించి పరిష్కరించాలన్నారు. ఎన్జీఎస్పీ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో సర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి దశను గడువు లోపు పూర్తి చేస్తామని తెలిపారు.నోటీసుల పంపిణీ కి సంబంధించి శ్రీశైలం నియోజకవర్గంలో పెండింగ్ ఉందని గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఫారం 6 సంబంధించి దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పటికీ ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. బీఎల్వో ల కు సంబంధించిన 9 కాల్స్ పెండింగ్లో ఉండగా వాటిల్లో రెండు 48 గంటలు దాటాయనీ వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్జీఎస్పీ ఫిర్యాదులు పెండింగ్లో లేవని తెలిపారు. 80283 నోటీసులు జనరేట్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన నోటీసుల ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. శ్రీశైలం నియోజకవర్గం నోటీసుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రక్రియ సజావుగా జరగాలని సిఈఓ సూచించగా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ రాము నాయక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీని సందర్శించిన

### – జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా



నంద్యాల, మహి న్యూస్, ఆగష్టు 20: ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీలో పరిశ్రమ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా గురువారం పరిశీలించారు. రెవెన్యూ, ఎక్సైజ్, పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్, లేబర్ తదితర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్, పరిశ్రమలో పాటిస్తున్న భద్రతా ప్రమాణాలు, గ్రీనరీ, పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్ నిర్వహణ, బై-ప్రొడక్ట్స్ ప్రాసెసింగ్ యూనిట్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్ను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహిస్తూ, వాటి ప్రాసెసింగ్ మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమ పరిసరాల్లో గ్రీనరీని మరింత పెంచాలని, పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

### 20 ద్విచక్ర వాహనాలు గుర్తింపు – జరిమానాలు

### విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

### మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచన



కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం కర్నూలు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నుంచి మౌర్య ఇన్ మధ్యలోని చైతన్య కళాశాల సమీపంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. వీటిలో కొన్ని అధిక సీసీ సామర్థ్యం కలిగిన వాహనాలు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులను పోలీసు అధికారులు పిలిపించి ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచించారు. రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మైనర్ డ్రైవింగ్‌కు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వకూడదని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్‌పై తనిఖీలు, చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.





# చెత్త కుప్పలు లేని నగరాన్ని నిర్మిద్దాం

### నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు

### 36 జీవీపీలకు సరికొత్త రూపాంతరం

### 50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా

కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): చెత్త కుప్పలు లేని పరిశుభ్రమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్, గాంధీనగర్, రోజా స్ట్రీట్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వాటిని సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నగర పరిధిలో 135 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (జీవీపీలు) గుర్తించగా, ఇప్పటికే 36 జీవీపీలను శుభ్రపరిచి గ్రీనరీ, మొక్కలు, బెంచీలు ఏర్పాటు చేసి సరికొత్త రూపాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, జీవీపీలు తిరిగి చెత్త కుప్పలుగా మారకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మిగిలిన జీవీపీల వద్ద దశలవారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై నిఘా ఉంచి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని సూచించారు. జీవీపీలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. నగరంలో సుమారు 1,55,914 గృహాలు ఉండగా, ఇంటింటి చెత్త సేకరణ కోసం 1,194 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు అందుబాటులో ఉన్నారని, పారిశుద్ధ్య పనుల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించి, పరిశుభ్రమైన నగర నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.







# నోటీసుల అందజేత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఫారం--6 దరఖాస్తులను పెంచాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్



కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): ఓటర్లకు నోటీసుల అందజేత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ అంశంపై నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. నోటీసుల పంపిణీ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న నియోజకవర్గాలను గుర్తించి, ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నోటీసుల అందజేత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పరిష్కారం కావాల్సిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నోటీసుల జారీ, విచారణ ప్రక్రియతో పాటు ఫారం--6 దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను ఓటర్లుగా నమోదు చేయడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వివేక్ యాదవ్ ఆదేశించారు. ఇందుకోసం కళాశాలల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాలు, ముద్రిత మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన యువ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఫారం--6 దరఖాస్తులు సమర్పించి ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఫారం--7, ఫారం--8 దరఖాస్తుల పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలింగ్ కేంద్రాల్లో కనీస హామీ సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

### 24 వేల దరఖాస్తులు పెండింగ్

జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. నోటీసుల పంపిణీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని మూడు రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విచారణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫారం--6, 7, 8లకు సంబంధించి సుమారు 24 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, రాబోయే 8--9 రోజుల్లో మొత్తం పెండింగ్‌ను పరిష్కరిస్తామని తెలిపారు. జాతీయ ఓటరు సేవా పోర్టల్, బుక్ ఏ కాల్స్‌కు సంబంధించిన పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకటనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

### పరీక్ష నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించనున్న పరీక్షను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలోని వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి ఆగస్టు 23 నుంచి 27వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ బాధ్యతలను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ చేపడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.28 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, కర్నూలు జిల్లాలో సుమారు 4,982 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలోని వివిధ సంస్థల్లో ఖాళీల భర్తీకి చేపట్టిన నియామక ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, కేంద్ర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విద్యుత్ ఉత్పత్తి సంస్థ, విద్యుత్ ప్రసార సంస్థల్లో పోస్టులు ఉన్నాయని, మొత్తం 630 పోస్టులకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, పొరపాట్లకు తావులేకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రద్దీ, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష సమయం మొత్తం పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ, ఇతర రవాణా సదుపాయాలను సమన్వయం చేసుకోవాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్షా కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు వారికి కేటాయించిన సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఇతర పోటీ పరీక్షలను నిర్వహించే సమయంలో అందిస్తున్న తరహాలోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగ పరీక్ష నిర్వహణకు కూడా అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు తహసీల్దార్లతో సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పరస్పర సమన్వయంతో పనిచేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, సీనియర్ అకౌంట్స్ అధికారి రాఘవులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, కర్నూలు రూరల్, కల్లూరు తహసీల్దార్లు రమేష్, ఆంజనేయులు, జీజీహెచ్ డీఎస్ఓ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ట్రాన్స్‌కో సిబ్బంది అధికారి సంతోష్, సబ్‌ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి, అయాన్ డిజిటల్స్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.



### ఓటర్లు సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### 18 ఏళ్లు నిండిన పౌరులు ఓటరుగా నమోదు కావాలి

### కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

# 22 నుంచి స్పెషల్ క్యాంపెయిన్ డేస్



కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్--2026 ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22, 23 తేదీల్లో ప్రత్యేక ప్రచార రోజులు (స్పెషల్ క్యాంపెయిన్ డేస్) నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, కుటుంబ సభ్యుల పేర్లను కూడా తనిఖీ చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు లేని వారు ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు లేదా మార్పులు ఉంటే ఫారం--8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనర్హులు, మరణించిన వారు లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్లకు సంబంధించి ఫారం--7 ద్వారా అభ్యంతరాలు, తొలగింపు కోసం దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార రోజులు నిర్వహిస్తున్నామని, ఓటర్లు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం..!

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మహి న్యూస్ ఆగస్టు 20: జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కు వివరించారు. గురువారం విజయవాడ నుండి సర్ నిర్వహణ, పురోగతిపై.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో.. కడప జిల్లా కలెక్టర్ బంగ్లా నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని వివరించారు. జిల్లాలో మొత్తం 3,07,685 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా అన్నింటినీ జారీ చేశామని, ఇప్పటివరకు 2,51,371 నోటీసులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే 32,949 విచారణలు పూర్తిచేసినట్లు వివరించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో భాగంగా ఫారం--6, ఫారం--7, ఫారం--8 ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ, ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఫారం--7 కింద 2,66,041 దరఖాస్తులు అందగా, వాటిలో 2,62,915 దరఖాస్తులు ఆమోదించబడినట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలు, క్లెయిమ్‌లు -- అభ్యంతరాల పరిష్కారం, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్డు మీటింగ్ హాలు నుండి డీఆర్వో మల్లికార్జునుడు, ఎస్డీసి వెంకటపతి, సంబంధిత ఎన్నికల, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల, కడప నందు "సద్భావనా దినోత్సవం" పై న్యాయ విజ్ఞాన సదస్సు




కడప మహి న్యూస్ ఆగస్టు 20.: 20-08-2026 తేదీన ? గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ శ్రీ జి. రామ గోపాల్, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి మరియు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ న్యాయవాదులచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ పి. మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత, పరస్పర గౌరవం మరియు సద్భావన యొక్క ప్రాధాన్యతను వివరించారు. కుల, మత, ప్రాంత, భాష తదితర భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో మెలగాలని సూచించారు. యువత సమాజంలో సద్భావన, సహనం, సామరస్యం మరియు జాతీయ సమైక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. శాంతియుతమైన, సామరస్యపూర్వకమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులతో సద్భావనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో కళాశాల కరెస్పాండంట్ డి.యస్.ఆర్ మనోహర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది, దశరథ రామి రెడ్డి పారా లీగల్ వాలంటరీ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మనోబంధు మానవత్వం తో స్నేహం ఫౌండేషన్... డా. అరుణారెడ్డి



కడప మహి న్యూస్ । ఆగష్టు 20, 2026: కడప మానసిక వైద్యశాలలో వైద్యం అందుకుంటున్న మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆపత్కాలంలో ఆదుకునేందుకు స్నేహం ఫౌండేషన్ సేవా కార్యక్రమం నిర్వహించింది. స్నేహం ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న గారి ఆధ్వర్యంలో, డా. అరుణారెడ్డి గారి సహాయ సహకారాలతో మానసిక అనారోగ్యంతో ఉన్న రోగులకు సబ్బులు, టూత్ పేస్ట్, టూత్ బ్రష్లు, మాంగో జ్యూస్లు అందజేయడం జరిగింది. "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అనే నినాదంతో లక్ష్మీ ప్రసన్న తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వైద్య బృందం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ లో పనిచేసే ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అందరి మన్ననలు పొందుతున్నాయని మనోబంధు సమన్వయకర్త సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి తెలియజేశారు. అక్కడ పనిచేస్తున్న డాక్టర్లకు, నర్సులకు, తదితర సిబ్బందికి ధన్యవాదాలు స్నేహం ఫౌండేషన్ దీప్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సద్భావనతోనే శాంతియుత సమాజ నిర్మాణం

## కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ఐకమత్యంతో మెలగాలి




కడప, ఆగస్టు 20, (మహి న్యూస్): శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత, పరస్పర గౌరవం, సద్భావనతో సమాజంలో సామరస్యాన్ని పెంపొందించుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు పిలుపునిచ్చారు. కడపలోని శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం "సద్భావనా దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రామ గోపాల్, సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత, పరస్పర గౌరవం, సద్భావనకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కుల, మత, ప్రాంత, భాష తదితర భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో జీవించాలని సూచించారు. యువతలో సద్భావన, సహనం, సామరస్యం, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. శాంతియుతమైన, సామరస్యపూర్వకమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎలాంటి విభేదాలు తలెత్తకుండా పరస్పర అవగాహన, గౌరవం, సహనంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో సద్భావనా ప్రతిజ్ఞ చేయించారు. సద్భావన, ఐక్యత, సామరస్యం, జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డి.యస్.ఆర్. మనోహర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ దశరథ రామి రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతికై జమ్మలమడుగులో శాంతి ర్యాలీ

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్ ఆగస్టు 20: ప్రపంచవ్యాప్తంగా శాంతి, సోదరభావం, మానవతా విలువలు మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ జమ్మలమడుగు మున్సిపాలిటీ



పరిధిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా




దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ హింస చోటుచేసుకున్నా దాని ప్రభావం మానవ సమాజంపై పడుతుందని అన్నారు. శాంతి, పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మన మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, హింసకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకూడదని సూచించారు. మానవతా విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమాజంలో నిజమైన శాంతి నెలకొంటుందని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లల్లో శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శాంతి ర్యాలీ ప్రజల్లో శాంతి, సామరస్యంపై అవగాహన కల్పించేలా సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధాలు, హింస, ఘర్షణలు చోటుచేసుకున్నప్పుడు అత్యధికంగా నష్టపోయేది సామాన్య ప్రజలేనని



నిర్వాహకులు పేర్కొన్నారు. అందువల్ల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునే వాతావరణం ఏర్పడాలని ఆకాంక్షించారు. మానవత్వమే అన్నింటికంటే గొప్పదనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే శాంతి ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన పలువురు పాల్గొని ప్రపంచ శాంతికి తమ సంఘీభావాన్ని తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను కాపాడేందుకు నిరంతరం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# పారదర్శకంగా ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందించాలి

## జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ చేతన్ టి.ఎస్. ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా చేపడుతున్నాం : జేసీ డా. నిధీమీనా

కడప, మహి న్యూస్ ఆగస్టు 20 : ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026)లో భాగంగా ప్రత్యేక ఓటరు జాబితాను




పారదర్శకంగా, స్వచ్ఛంగా రూపొందించాలని జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ చేతన్ టి.ఎస్. ఈఆర్వోలు, ఏఈఆర్వోలను ఆదేశించారు. కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో గురువారం ఎస్ఐఆర్--2026 లో భాగంగా జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ చేతన్ టిఎస్... జిల్లా జేసీ డా. నిధీమీనా, డిఆర్వో మల్లికార్జునుడు లతో కలిసి




గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ చేతన్ టిఎస్ మాట్లాడుతూ... ఓటరు జాబితా రూపకల్పనలో ఎన్నికల కమీషన్ ప్రక్రియ, నిబంధనలు అమలు చేయాలన్నారు. దేశంలో పెద్ద ఎత్తున జరిగే ఎన్నికల నిర్వహణలో చిన్న తప్పు జరగకుండా ఉండాలంటే ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదులో వివరాలు.పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తే తప్పులు జరిగేందుకు అవకాశం ఉండదన్నారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో 100 శాతం ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. ప్రతి ఓటర్ల జాబితాని పరిశీలన చేయాలని, బిఎల్వోలకు శిక్షణ కూడా ఇవ్వాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు వారి ఫిర్యాదులను ముందుగానే అందించాలని, క్షేత్రస్థాయిలో నాయకులకు తెలియజేసి అందరూ సహకరించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జేసీ డా. నిధీమీనా జిల్లాలో ఎస్.ఐ.ఆర్. నిర్వహణ గురించి వివరిస్తూ... జిల్లాలో మొత్తం 18,96,231 మంది ఓటర్లు ఉండగా, జూలై 24 నాటికి 64,434 మంది (3.40 శాతం) మ్యాపింగ్ కాని ఓటర్లు, 2,43,180 మంది (12.82 శాతం) మ్యాపింగ్‌లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లు ఉన్నట్లు జేసీ డా. నిధీమీనా తెలిపారు. కడప నియోజకవర్గంలో అత్యధికంగా 25,538 మంది మ్యాపింగ్ కాని ఓటర్లు ఉన్నారని వివరించారు. ఆగస్టు 20 నాటికి 3,07,685 నోటీసులను 100 శాతం జనరేట్ చేశామని, ఎక్కడా పెండింగ్ లేదని తెలిపారు. జిల్లాలోని 2,251 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బీఎల్ఓ--బీఎల్ఏ సమావేశాల మినిట్స్ కూడా పూర్తిగా అప్‌లోడ్ చేశామని వెల్లడించారు. ఫారాలు 9, 10, 11, 11ఏ, 11బీ ప్రచురణ అనంతరం ఏడు రోజుల నోటీసు గడువు ముగిసిన వెంటనే ఫారాలు 6, 6ఏ, 7, 8 పరిష్కార ప్రక్రియ చేపట్టాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ చేతన్ టి.ఎస్. సూచించినట్లు జేసీ తెలిపారు. సెప్టెంబర్ 21లోపు నోటీసుల ప్రక్రియ, సెప్టెంబర్ 28లోపు విచారణలు, తుది ఉత్తర్వులు పూర్తి చేయాలని సూచించినట్లు వివరించారు. అలాగే ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించి, బీఎల్ఓలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా వచ్చిన 3,162 ఫిర్యాదుల్లో 3,098 మూసివేసి, 49 పరిష్కరించామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా 2,251 కేంద్రాలను 2,444కు పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, కొత్తగా 193 కేంద్రాల ఏర్పాటు, 20 కేంద్రాల మార్పు, 20 కేంద్రాల పేర్ల మార్పునకు ప్రతిపాదనలు పూర్తయ్యాయని జేసీ డా. నిధీమీనా వివరించారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# సద్భావనతో వివాదాలకు దూరంగా ఉండాలి

## మధ్యవర్తిత్వం-3.0, జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన "కేసులు లేని గ్రామం"గా సత్యనారాయణపురం కొనసాగాలి ఆళ్లగడ్డ కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి

కర్నూలు, ఆగస్టు 20: (మహి న్యూస్): కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యంతో జీవించాలని కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజలకు పిలుపునిచ్చింది. కర్నూలు ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ జి. కబర్ది ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో గురువారం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

### "కేసులు లేని గ్రామం"గా సత్యనారాయణపురం

నంద్యాల జిల్లా గోస్పాడు మండలం సత్యనారాయణపురంలో "కేసులు లేని గ్రామం"గా గుర్తించిన నేపథ్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు చట్టపరమైన హక్కులు,



బాధ్యతలు, వివాదాల నివారణ, ముందస్తు జాగ్రత్తలు, పరస్పర చర్చలు మరియు రాజీ ద్వారా వివాదాల పరిష్కారం, అవసరమైన సమయంలో న్యాయ సేవలను పొందే విధానం, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని "కేసులు లేని గ్రామం"గా కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా వివాదాలకు దూరంగా శాంతియుతంగా, సామరస్యంతో జీవించేందుకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. సద్భావనా దివస్ సందర్భంగా గ్రామస్తులతో "సద్భావనా ప్రతిజ్ఞ" చేయించారు. కుల, మత,



ప్రాంతీయ వ్యత్యాసాలను పక్కనబెట్టి, హింసాత్మక మార్గాలను నిరాకరిస్తూ రాజ్యాంగబద్ధమైన చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి. సుస్మిత, సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆళ్లగడ్డ కోర్టులో సద్భావనా దివస్‌పై అవగాహన

ఆళ్లగడ్డ కోర్టు ఆవరణంలో సద్భావనా దివస్ సందర్భంగా శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, సామరస్యం, ఐక్యత ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ




సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, ఆళ్లగడ్డ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి. భాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. న్యాయవాదులు, పోలీసు అధికారులు, అడ్వకేట్ క్లర్కులు, కక్షిదారులకు సద్భావనా దివస్ ఉద్దేశ్యం, ప్రాధాన్యతను వివరించారు. వివాదాలను పరస్పర అంగీకారం, చర్చలు, రాజీ ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా సమాజంలో సద్భావన మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.



### మధ్యవర్తిత్వం-3.0తో వేగవంతమైన పరిష్కారం

మధ్యవర్తిత్వం--3.0పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, కోర్టు తీర్పు కోసం దీర్ఘకాలం వేచి ఉండకుండా పక్షాల పరస్పర అంగీకారంతో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని వివరించారు. దీని ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సంబంధాలను కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

### సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

2026 సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై కూడా అవగాహన కల్పించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలకు లోక్ అదాలత్ ప్రయోజనాలను తెలియజేసి, అధిక సంఖ్యలో కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను సరళమైన, వేగవంతమైన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీకి అవకాశం ఉన్న తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

### ఆళ్లగడ్డ కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, కర్నూలు ప్రధాన జిల్లా న్యాయమూర్తి జి. కబర్ది ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆళ్లగడ్డ కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించి, ఖైదీలకు అందిస్తున్న న్యాయ సహాయంపై వివరాలు తెలుసుకున్నారు. న్యాయవాదులు లేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్లకు పైబడిన ఖైదీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు, వీలైనంత త్వరగా బెయిల్ మంజూరయ్యేలా న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షాకాలాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, రేషన్, ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు కచ్చితంగా హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించారు. ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలును సంప్రదించవచ్చని తెలిపారు. న్యాయ సహాయం కోసం లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ 15100 గురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జైలు అధికారులు, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాదులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, అడ్వకేట్ క్లర్కులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com